క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక


రాంబాబు, అధ్యక్షుడు

కమలాపూర్: నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షుడిగా మొగిలిచెర్ల రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణానికి చెందిన నాయీ బ్రాహ్మణులు మంగళవారం మండల కేంద్రంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మొగిలిచెర్ల మొగిలి, ప్రధాన కార్యదర్శిగా మొగిలిచెర్ల ప్రశాంత్, కోశాధికారిగా మొగిలిచెర్ల శ్రీనివాస్, సభ్యులుగా మొగిలిచెర్ల రాజేందర్, మొగిలిచెర్ల రాజేష్, మొగిలిచెర్ల అశోక్, మామునూరి అనిల్, గౌరవ అధ్యక్షుడిగా మొగిలిచెర్ల కుమారస్వామి, మొగిలిచెర్ల వీరస్వామి, సలహాదారులుగా మొగిలిచెర్ల వీరస్వామి, మొగిలిచెర్ల సాంబయ్యను ఎన్నుకున్నారు.

ఆర్థిక సాయం అందజేత



దామెర: మండలంలోని ఒగ్లాపూర్‌కు చెందిన రెడ్డి సంఘం సీనియర్ నాయకుడు మన్నెం రవీందర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ సంఘం మండల అధ్యక్షుడు కేతిపెల్లి శ్రీధర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. రవీందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఒగ్లాపూర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రూ. 10,000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నెం ఇంద్రారెడ్డి, పలకల శ్రీనివాస్‌రెడ్డి, మన్నెం ప్రకాష్‌రెడ్డి, పలకల సాంబశివరెడ్డి, మన్నెం రమణారెడ్డి, వంచ రవీందర్ రెడ్డి, మన్నెం రఘుపతిరెడ్డి, కేతిపెల్లి రాజిరెడ్డి, మన్నెం జైపాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సమ్మిరెడ్డి, రాంరెడ్డి ఉన్నారు.

నరేష్‌కు అవకాశం ఇవ్వాలి

శాయంపేట : బహుజన సమాజ్‌వాజ్ పార్టీ భూపాలపల్లి, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏబీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్‌కు అవకాశం కల్పించి, బీఫాం కేటాయించాలని ఏబీఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు బొట్ల నరేష్, చెల్పూరి శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు మంగళవారం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ నుంచి విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న మంద నరేష్‌కు భూపాలపల్లి లేదా పరకాల నుంచి బీఎస్పీ టికెట్ ఇవ్వాలన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని ముందుకు నడిపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దార సురేష్, నాగుల పవన్‌కల్యాణ్, నాలికె ప్రతాప్, మచ్చ పవన్‌కల్యాణ్, రజిని, కిరణ్, సాయి, వెంకటేష్ ఉన్నారు.

ఎంపీఓకు అభినందన



దామెర: మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కే.వీ. రంగాచారికి ఎంపీడీఓ కాసర్ల రవీందర్, పంచాయతీ కార్యదర్శులు మంగళవారం పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి ఇంజపల్లి నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అర్శం శ్రీనివాస్, పరకాల డివిజన్ అధ్యక్షుడు మనోహర్, మండల కార్యదర్శులు అన్నపూర్ణ, సరళ, వేణుమాధవ్, సందీప్, సుకన్య, ధర్మారెడ్డి, మణిదీప్, పద్మ, కంప్యూటర్ ఆపరేటర్ రాజు ఉన్నారు.

పరామర్శ



ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం మల్లారం, రసూల్‌పల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. నాయకులు పాతపల్లి సంపత్, చీకట్ల రాజయ్య, రమేష్, రాములు, రామచంద్రం, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

వాహన తనిఖీలు



ఆత్మకూరు : మండలంలోని గుడెప్పాడ్ జంక్షన్‌లో మంగళవారం స్థానిక సీఐ రవి రాజు మంగళవారం వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలో ఉన్న నేపథ్యంలో సంబంధిత పత్రాలు లేకుండా నగదు తీసుకెళ్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతిఒక్కరూ వాహనపత్రాలు కలిగి ఉండాలన్నారు. ఎస్సైలు ప్రసాద్, రాజేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అధికారుల అలర్ట్

- ఎన్నికల నియమావళిని పకడ్బందీగా పాటించాలని సూచన
- రాజకీయ పార్టీల ఫ్లెక్సీల తొలగింపు


ఎల్కతుర్తి: ముల్కనూర్‌లో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను తొలగిస్తున్న అధికారులు

ఎల్కతుర్తి: కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికల కోడ్ అమలు చేయగా మండల అధికారులు అలర్ట్ అయ్యారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఏర్పాటు చేసిన వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను గ్రామపంచాయతీ సిబ్బంది మంగళవారం తొలగించారు. స్థానిక సీఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ముల్కనూరు, ఎల్కతుర్తి ప్రధాన రహదారిపై పోలీసులు ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. ఎంపీడీఓ భాస్కర్, ఎస్సైలు సాయిబాబు, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

శాయంపేట : ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి ఎన్నికల కోడ్ విధించినట్లు తెలిపారు. మండలంలో రోడ్లకిరువైపు ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీల బ్యానర్లు, హోర్డింగులు, పోస్టర్లు, కటౌట్లను బుధవారం మధ్యాహ్నం 12గంటల్లోపు తొలగించాలని సూచించారు. ప్రైవేట్ వ్యక్తుల ఇళ్ల గోడలపై ప్రచార రాతలను ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 12గంటల్లోపు చెరిపివేయాలని లేదా ఆ ఇంటి యజమాని నుంచి అనుమతి పత్రం సమర్పించాలని సూచించారు. అనుమతి పత్రంతో రాతలు కొనసాగిస్తే పోటీ చేసే అభ్యర్థి ఖర్చులో విలువ కట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా వాహనాలను రిటర్నింగ్ అధికారి ద్వారా, మైకులకు ఎస్సై ద్వారా, మీటింగ్ నిర్వహించేందుకు ఏసీపీ ద్వారా అనుమతి పొందాలని సూచించారు. అనంతరం ఎస్సై దేవేందర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో రాజకీయ పార్టీల నాయకులు గొడువలు, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టింగ్‌లు పెడితే కేసులు నమోదు చేసి బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. యువత ఎన్నిల ప్రచార సమయంలో గొడవలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని తద్వారా ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులవుతారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎంపీఓ రంజిత్, ఏఆర్‌ఐ హుస్సేన్, కార్యదర్శులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


శాయంపేట : మాట్లాడుతున్న ఎంపీడీఓ



దామెర : వాల్‌రైటింగ్స్ తొలగిస్తున్న సిబ్బంది

పకడ్బందీగా అమలు చేయాలి

దామెర: ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి అన్నారు. మండల కేంద్రంతో పాటు ఊరుగొండ, ఒగ్లాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆమె పరిశీలించారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వాల్‌రైటింగ్స్, బ్యానర్లు తొలిగిస్తున్నతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. ఎన్నికల కమిషషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీలు నియనిబంధనలు పాటించాలని అన్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలన్నారు.

తపాలా సేవలను వినియోగించుకోవాలి


మాట్లాడుతున్న సూపరింటెండెంట్ రమాదేవి

మడికొండ: తపాలా శాఖ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఏఎస్‌పీ ఎం.రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం మడికొండలోని రైతు వేదికలో జరిగిన సమావేశంలో రఫీ అధ్యక్షతన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. తపాలా కార్యాలయంలో మహిళలకు, చిన్నపిల్లలకు, అన్ని వర్గాల ప్రజలకు తపాలా శాఖ అందించే పొదుపు, బీమా పథకాలు, ఐపీపీబీ, బ్యాంకింగ్ ద్వారా అందించబడే అన్ని సేవలను వినియోగించుకోవాలన్నారు. బీమా పాలసీలు చేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు సంధ్యారాణి, మల్లారెడ్డి, రాజేందర్, అనీల్, కిషన్, ఎం.శ్రీనివాసులు, ఎస్ విజయరామరాజు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, స్థానికులు పాల్గొన్నారు.

భగవద్గీత టైంబెల్ బహూకరణ

రామన్నపేట : వరంగల్ భద్రకాళీ దేవస్థానాన్ని అంతర్జాతీయ వైశ్య ప్రతినిధులు మంగళవారం సందర్శించారు. అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానానికి భగవద్గీత టైంబెల్‌ను బహూకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ఇంటర్నేషనల్ గవర్నర్ రవ్వ గీత, ఆఫీసర్స్ గుండా ప్రకాశ్, మల్యాల వీరమల్లయ్య, తోట నర్సయ్య, గంప సాంబమూర్తి, శ్రీరాం, శైలజ, గాదె వాసుదేశ్, టి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పల్సర్ ఎన్-150 బైక్ ఆవిష్కరణ

వరంగల్ : వరంగల్ ములుగు రోడ్డు సమీపంలోని అనికా బజాజ్ షోరూంలో నూతన పల్సర్ ఎన్-150 బైక్‌ను 3, 11వ డివిజన్ల కార్పొరేటర్లు జన్ను షీభారాణి, దేవరకొండ విజయలక్ష్మి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనికా బజాజ్ జీఎం గిరిధర్ మాట్లాడుతూ 150 సీసీ పల్సర్ ఎన్-150 బైక్‌ను నూతన హంగులతో విడుదల చేశారన్నారు. ఈ బైక్ 13.5 ఎన్‌ఎం టార్క్‌తో 14.5 గరిష్ఠ శక్తి, ఏబీఎస్ అత్యుత్తమ బ్రేకింగ్ సిస్టం కలిగి ఉందన్నారు. ఎల్‌ఈడీ ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్, ఎల్‌ఈడీ డే టైం రన్నింగ్ లైట్లు ఉన్నాయన్నారు. సింగిల్ సీట్ సెటప్, మస్క్యూలర్ లుకింగ్ ఫ్యూయల్ ట్యాంక్ ఉందన్నారు. మూడు కలర్లలో అందుబాటులో ఉన్నాయన్నారు. సైడ్ స్టాండ్ ఇంజిన్ కటాఫ్ ఆప్షన కూడా ఉందన్నారు. కార్యక్రమంలో సేల్స్ మేనేజర్, స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

సొంత నిధులతో విద్య, వైద్యం అందిస్తా

- వినయ్ భాస్కర్‌కు ఓటు వేస్తే మీరు రోడ్డు పాలవుతారు
- మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జంగా

నయీంనగర్ : వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే సొంత నిధులతో ఉన్నత స్థాయి విద్యా ప్రమాణాలు, కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటు చేసి వైద్యం అందిస్తానని మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ 54వ డివిజన్ ఫైన్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ గ్యారంటీ కార్డుపై మహిళలకు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ప్రజల కనీస అవసరాలను పట్టించుకోలేదని, ఆయనకు ఓటు వేస్తే మీరు రోడ్డు పాలు అవుతారన్నారు. నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదన్నారు. నగరం దాటితే పారిశ్రామికవేత్తగా చెలామణి అవుతూ చెన్నైలో ఆస్తులను కూడబెట్టి హనుమకొండలో అమాయకంగా ఉంటాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందికొండ చిన్నరాజు, కట్ల శ్రీనివాస్, మహిళా నాయకలు, యూత్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన బోయినిపల్లి

హన్మకొండ: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును కార్పొరేటర్ బోయినిపల్లి రంజిత్ రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని హైదరాబాద్ ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం, మిఠాయి అందించగా శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

సేవా కార్యక్రమాల్లో ఎల్‌ఐసీ ముందంజ


బస్సును అందజేస్తున్న శ్యామ్‌సుందర్

హన్మకొండ అర్బన్ : సేవా కార్యక్రమాల్లో ఎల్‌ఐసీ సంస్థ ఎప్పుడు ముందుండి సహకారం అందిస్తుందని ఎల్‌ఐసీ సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ ఎల్.కె.శ్యామ్‌సుందర్ తెలిపారు. మంగళవారం నగరంలోని జులైవాడలోని బన్ను న్యూరో హెల్త్ రిహాబిలిటేషన్ ఇనిస్టిట్యూట్‌కు ఎల్‌ఐసీ ఆధ్వర్యంలో 40 సీట్ల స్కూల్ బస్సును సీఎస్సార్ ఫండ్ కింద అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ ఎల్‌ఐసీ నిబంధనలకు అనుగుణంగా ఏ సంస్థలకైనా సీఎస్సార్ ఫండ్స్ కింద సహాయం అందించేందుకు తాము ఎప్పుడు ముందుంటామన్నారు. కార్యక్రమంలో బన్ను న్యూరో హెల్త్ రిహాబిలిటేషన్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుడు డాక్టర్ చరణ్‌జిత్‌రెడ్డి, సంస్థ ప్రధాన కార్యదర్శి ఈ.వీ శ్రీనివాస్‌రావు, ప్రిన్సిపాల్ వి.కిరణ్‌కుమారి, ప్రెసిడెంట్ వి.చంద్రజిత్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, ఎల్‌ఐసీ రీజినల్ మేనేజర్ ఉతుప్ జోసెఫ్, సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎం.సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

రామన్నపేట : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం 24వ డివిజన్ ప్రెసిడెంట్ నారగోని స్వప్న మురళీగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్, బీఎస్పీ నుంచి మహిళా కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన బీఎస్పీ సిటీ కన్వీనర్ సోమలక్ష్మి, బీఆర్‌ఎస్ నాయకురాలు అరుణతో పాటు 200 మంది మహిళలకు సురేఖ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సకినాల రజనీకాంత్, టీపీసీసీ సభ్యులు నల్గొండ రమేష్, కార్యదర్శి మీసాల ప్రకాశ్, మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణుగోపాల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

కాజీపేట అర్బన్ : కాజీపేటకు నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా వంగపల్లి ప్రణయ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హన్మకొండ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐగా విధులు నిర్వహిస్తున్న ప్రణయ్ పదోన్నతిపై కాజీపేటకు డీటీగా వచ్చారు. ఇక్కడ పనిచేసిన హేమ భూపాలపల్లి తహసీల్దార్‌గా పదోన్నతిపై వెళ్లారు. ఈ సందర్భంగా ప్రణయ్‌కి సిబ్బంది స్వాగతం పలికారు.

కొండెంగలను తరలించారు


కొండెంగలను తరలిస్తున్న సిబ్బంది

ఆత్మకూరు : మండల కేంద్రంలో సంచరిస్తున్న కొండెంగలను పంచాయతీ సెక్రటరీ మేడ యాదగిరి ఆధ్వర్యంలో పట్టుకొని అడవికి తరలించారు. జూపార్క్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ డార్టింగ్ గన్‌తో మత్తు మందు ఇచ్చారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విలాసాగరం రాజు, సిబ్బంది శంకర్, స్వామి, కొమురయ్య, ఆకాష్ వాహనంలో తరలించారు. కొన్ని రోజులుగా కొండెంగలతో తీవ్ర ఇబ్బందులు పడిన స్థానికులు కొండెంగలను తరలించిన పంచాయతీ కార్యదర్శి యాదగిరి, సిబ్బందిని కృతజ్ఞతలు తెలిపారు. కాగా పట్టుకున్న కొండెంగలను అటవీ ప్రాంతంలో వదిలేయనున్నట్లు కార్యదర్శి యాదగిరి, సిబ్బంది వెల్లడించారు.

డిస్నీల్యాండ్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



బతుకమ్మలతో విద్యార్థినులు, తదితరులు

దామెర: మండలంలోని ఒగ్లాపూర్ సమీపంలో గల డిస్నీల్యాండ్ పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ సంబురాలు చేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రతిఒక్కరూ పండుగలను జరుపుకోవాలన్నారు. సద్దుల బతుకమ్మను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. డైరెక్టర్లు కావ్యశ్రీ, మీనా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగదు, బంగారం అపహరణ


విచారణ చేపట్టిన ఎస్సై నవీన్‌కుమార్

ఐనవోలు: తాళం వేసిన ఇంట్లో దొంగలు పడ్డారు. నగదుతో పాటు బంగారాన్ని అపహరించారు. ఈ సంఘటన మండలంలోని పున్నేలు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై వంగాల నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బొల్లం లింగమూర్తి వ్యక్తిగత పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వరంగల్‌కు వెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో ఉన్న రూ.40 వేల నగదుతో పాటు అరతులం బంగారం దొంగిలించారని బాధితుడు వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

దుర్గంపేటలో ట్రాక్టర్..

దామెర: జాతీయ రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన ట్రాక్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. ఈ సంఘటన మండలంలోని దుర్గంపేటలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పరకాల రూరల్ సీఐ మల్లేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గండు కుమారస్వామికి రెండు ట్రాక్టర్లు ఉన్నాయి. సోమవారం రాత్రి ఒక ట్రాక్టర్‌ను జాతీయరహదారికిరువైపుల, మరో ట్రాక్టర్‌ను ఇంటి ఎదుట పార్కింగ్ చేశారు. కాగా మంగళవారం ఉదయం జాతీయ రహదారికిరువైపుల నిలిపిన జాన్‌డీర్ 5050 ట్రాక్టర్ కనిపించలేదు. అక్కడే ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించగా గుర్తుతెలియని వ్యక్తులు రోటోవేటర్‌తో సహా ట్రాక్టర్‌ను చోరీ చేసినట్లు గుర్తించాడు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గండ్ర

శాయంపేట : నవంబర్ 30వ తేదీన జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు అరికిల్ల దేవయ్య, మారెపల్లి క్రాంతికుమార్, మారెపల్లి సుధాకర్ మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనను ప్రజలు మళ్లీ గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ కొట్టబోతుందని అన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పరకాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలెపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు దూదిపాల రాజిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్ బెడ్రూం' ఇళ్ల బిల్లులు చెల్లించాలి


గ్యారంటీ స్కీంలను వివరిస్తున్న నాయకులు

శాయంపేట : మండలంలోని గంగిరేణిగూడెంలో నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇళ్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ కార్డు స్కీంలను మండలంలోని గంగిరేణిగూడెంలో మంగళవారం ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వం నుంచి అగ్రిమెంట్ ప్రకారం బిల్లులు తీసుకుంటున్న కాంట్రాక్టర్ ఇప్పటివరకు లబ్ధిదారులకు చెల్లించలేదన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే గండ్రవెంకటరమణారెడ్డి ఇప్పటి వరకూ ఇవ్వలేదన్నారు. నిమ్మల రమేష్, రాజ్‌కుమార్, రాజిరెడ్డి, శంకర్, కృష్ణమూర్తి, రమేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ సారయ్య

రామన్నపేట : నగరంలోని శ్రీనివాస కాలనీలో గల శృంగేరి శంకర మఠంలో శ్రీ శార ద శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 14 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రధాన అర్చకులు సంగమేశ్వరజోషిలు పేర్కొన్నారు. ఉత్సవాల కరపత్రాన్ని మంగళవారం ఎమ్మెల్సీ శంకర సేవా సమితి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ ఉభయ జగద్గురువులు శ్రీ భారతి తీర్థ మహాస్వామి, విధుశేఖర భారతీస్వామి ఆశీస్సులతో ప్రతి ఏడాది మాదిరిగానే ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.14న అమ్మవారిని పసుపు అలంకరణలో, హ రిద్ర దర్శనంలో సాక్షాత్కరిస్తారు. అక్టోబర్ 14 నుంచి 24 వరకు ఉదయం నుంచి రాత్రి వరకు నిత్యపూజ, హోమం, రుద్రాభిషేకం, సాహి తీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతాయని తెలిపారు. సేవా సమితి సభ్యులు శ్రీరంగచారి, స్వామి, చంద్రశేఖర్, బలరామశాస్త్రి, సాంబమూర్తి, డాక్టర్ నటరాజు, దేవేందర్, భాస్కర్, రామరావు పాల్గొన్నారు.

13న సంఘీభావ బైక్ ర్యాలీ


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాలమహానాడు నేతలు

హన్మకొండ అర్బన్ : భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అతిపెద్ద విగ్రహాన్ని అమెరికాలోని మేరీ ల్యాండ్‌లో ఈనెల 14న ఆవిష్కరిస్తున్న సందర్భంగా ఈనెల 13న వరంగల్ ఎంజీఎం సెంటర్ నుంచి కాజీపేట రైల్వే స్టేషన్ వరకు సంఘీభావ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జాతీయ మాలమహానాడు ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు తెలిపారు. మంగళవారం నగరంలో మాల మహానాడు ట్రైసిటీ అధ్యక్షుడు అంకేశ్వర రామచంద్రరావుతో కలిసి ఆయన సంఘీభావ యాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ర్యాలీలో దళిత బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సాదు కుమారస్వామి, నాయకులు సింగారపు రవిప్రసాద్, అంకుష్ రవికుమార్, కూసమల్ల రవికుమార్, దండు రవీందర్, సిరిమల్ల రాధాకృష్ణ, బండి సాంబయ్య, జనపట్ల సారయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

వరంగల్ క్రైం : పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ.మధుసూదన్ తెలిపారు. సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని న్యూశాయంపేట పరిసర ప్రాంతంలో ఐదుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.13,860 నగదు, మూడు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. న్యూశాయంపేటకు చెందిన రాసమళ్ల రాము, పిండి కొమురయ్య, రాసమళ్ల మధును అదుపులోకి తీసుకొగా మరో ఇద్దరు నిందితులు న్యూశాయంపేటకు చెందిన కడప బాలేష్, కాసాని యామినికుమార్ పరారైనట్లు పేర్కొన్నారు. సీఐ పులి రమేష్, ఎస్సై లవణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.